RNI-TELTEL/2017/72695

27 అక్టోబర్ 2023

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

ఎడిటర్: చంద్రశేఖర్

సంపుటి : 6, సంచిక :234

వెల:3 రూ/-

www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## 119 నియోజకవర్గాల్లో పోటీ చేసేవారంతా కేసీఆర్లే

- బీఆర్ఎస్ ఓడిపోతే ప్రజలకు నష్టమన్న కేసీఆర్
- తాను ఉద్యమాన్ని ప్రారంభించి నప్పుడు ఎవరు ఎక్కడ ఉన్నారో ప్రజలకు తెలుసునన్న కేసీఆర్
- ప్రపంచంలోనే దళిత బంధు అనే పదం పుట్టించిందే తాను అన్న కేసీఆర్

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఓడిపోతే తనకు వచ్చే నష్టమేమీలేదని, ప్రజలే నష్టపోతారని తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు. గురువారం వనపర్తి ప్రజా ఆశీర్వాద బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ... ఇరవై ఏళ్ల క్రితం పిడికెడు మందితో తాను ఉద్యమాన్ని ప్రారంభించానన్నారు. నాడు తెలంగాణకు అన్యాయం జరిగినప్పుడు నోరు మూసుకొని కూర్చున్నది ఎవరు? అని ప్రశ్నించారు. అప్పుడు ఎవరు ఎక్కడ ఉన్నారో... ఎవరు ఎవరి బూట్లు మోస్తున్నారో ప్రజలందరికీ తెలుసునని చెప్పారు. ఇప్పుడేమో కొడంగల్ రమ్మని ఒకరు.. గాంధీ బొమ్మ వద్దకు రావాలని మరొకరు సవాల్ విసురుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు పాలమూరు ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేశారని ఆరోపించారు. వలసల వనపర్తిని తాము వరి పంటల వనపర్తిగా మార్చామన్నారు. ముస్లింలను కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా మాత్రమే చూసిందన్నారు. కానీ తాము మాత్రం వారి సంక్షేమానికి పెద్దపీట వేశామన్నారు. 119 నియోజకవర్గాల్లో పోటీ చేసేవారంతా కేసీఆర్లే అన్నారు. తానూ రైతునేనని, రైతు బంధును, దళిత బంధు అనే పదాలు పుట్టించి.. దేశానికి పరిచయం చేసిందే తాను అన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రపంచంలోనే రైతుబంధు అనే పదాన్ని పుట్టించింది ఈ కేసీఆర్ అన్నారు.కాంగ్రెస్ హయాంలో మీటర్లు, మోటార్లు గుంజుకుపోయిన సందర్భాలు ఉన్నాయని, కానీ ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదన్నారు. ఇప్పుడు రైతులు కట్టాల్సిన కరెంట్ బిల్లును ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గానికి తాను వచ్చి ప్రచారం చేయాల్సిన అవసరం లేదని, ఎందుకంటే తమ పార్టీ నుంచి పోటీ చేసేవారంతా కేసీఆర్‌లే అన్నారు. ఉన్న తెలంగాణను ఊడగొట్టిందెవరు? తెలంగాణ కోసం కొట్లాడిందెవరో ప్రజలు ఆలోచించాలన్నారు.

వివరాలు 2లో..





## కర్ణాటకలో ప్రమాదం.. 12 మంది ఆంధ్రప్రదేశ్ వాసుల మృతి




- ఆగి ఉన్న లారీని వెనక నుంచి ఢీ కొట్టిన కారు
- చిక్కబళ్లాపుర సమీపంలో హైవేపై ఘోర ప్రమాదం
- దట్టమైన పొగమంచు వల్ల దారి కనిపించకపోవడమే కారణం

వివరాలు 2లో..

## భూమిలో నీళ్లు అయిపోతున్నాయ్..

### ఐక్యరాజ్యసమితి వార్నింగ్

- కీలకమైన టిప్పింగ్ పాయింట్ కు దిగువకు భూగర్భ జలాలు
- 2025 నాటికి పడిపోతాయని ఐక్యరాజ్య సమితిహెచ్చరిక
- ఒక్కసారి ఇది ఏర్పడితే తిరిగి కోలుకోవడం కష్టమని విశ్లేషణ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మారుతున్న వాతావరణ పరిస్థితుల కారణంగా భూమిపై చాలా వైపరిత్యాలు, పరిణామామలు చోటుచేసుకుంటున్నాయి. భూమిపై రోజురోజుకీ పెరుగుతున్న వేడి కారణంగా జీవజాలం ఇప్పటికే ప్రమాదంలో పడ్డ ఈ తరుణంలో.. తాజాగా ఐక్యరాజ్యసమితి

వివరాలు 2లో..

## హమాస్ పరోక్ష లక్ష్యం భారత్ ప్రాజెక్టును దెబ్బకొట్టడమేనా?

- ఇదే కారణమై ఉండొచ్చన్న అమెరికా అధ్యక్షుడు
- ఎలాంటి కవ్వింపులు లేకుండా రెచ్చిపోయిన హమాస్ మిలిటెంట్లు
- ఏకపక్షంగా ఇజ్రాయెల్ పై ముప్పేట దాడులు
- భారత్-మిడిల్ ఈస్ట్, యూరప్ ప్రాజెక్టుకు వ్యతిరేకమన్న సందేహం




**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎలాంటి కవ్వింపులు లేవు. ఇజ్రా యెల్ దాడులు చేసింది లేదు. మరి పాలస్తీనాకు చెందిన హమాస్ మిలిటెంట్లు ఎందుకని మూకుమ్మడి గా ఇజ్రాయెల్ పై విరుచుకుపడ్డారు? అది కూడా ఎన్నడూ లేని విధంగా వేలాది క్షిపణులతో, భూమి, సముద్ర మార్గాల ద్వారా ఇజ్రాయెల్ లోకి చొరబడి కనిపించిన వారిని అంతమొందించడం

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీ కవిత ఎక్కడ పోటీ చేసినా ఆమెకు ఓటమి తప్పదు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నిజామాబాద్ లోక్ సభ సెగ్మెంట్ లోని 7 స్థానాలను కైవసం చేసుకుంటామని నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ హేమా హేమీలకు ఓటమి తప్పదన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన ఎమ్మెల్సీ కవిత.. తమ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఎమ్మెల్సీ కవిత ఎక్కడ పోటీ చేసినా ఆమెకు ఓటమి తప్పదన్నారు. గజ్వేల్?లో సీఎం

వివరాలు 2లో..



## భారత్ నిర్ణయాన్ని స్వాగతించిన కెనడా



- కొన్ని రకాల వీసాల జారీని ప్రారంభించిన భారత్
- భారత దౌత్య సిబ్బంది రక్షణకు లభించిన హామీ?
- హర్ దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ పై నిందలతో నిలిచిపోయిన వీసాలు

వివరాలు 2లో..

## కోమటిరెడ్డి సోదరులకు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం



- బీఆర్ఎస్‌పై ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారన్న జగదీశ్ రెడ్డి
- రేవంత్, కిషన్ రెడ్డిలు కూడబలుక్కొని విమర్శలు చేస్తున్నారన్న మంత్రి
- రైతుబంధు ఆపాలని కాంగ్రెస్ ఫిర్యాదు చేయడం దుర్మార్గమని వ్యాఖ్య

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** శాసనసభ ఎన్నికల్లో కోమటిరెడ్డి సోదరు లకు ప్రజలు కర్రుగాల్చి వాతపెట్టడం ఖాయమని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. ఆయన గురువారం ఏబీఎన్‌తో మాట్లాడుతూ... దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వనన్ని పథకాలను కేసీఆర్ ఇస్తున్నారని, అందుకే ప్రజలు బీఆర్ఎస్‌పై సంపూర్ణ విశ్వాసంతో

వివరాలు 2లో..

## 8 మంది మన నేవీ అధికారులకు ఖతార్ ఉరిశిక్ష



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ఎనిమిది మంది మాజీ భారత నావికాదళ అధికారులకు మరణ శిక్ష విధిస్తూ ఖాతార్ కోర్టు తీర్పు చెప్పింది. ఈ విషయంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం గురయ్యామని భారత విదేశాంగ శాఖ గురువారం (అక్టోబర్ 26) తెలిపింది. నావీ అధికారుల మరణశిక్షపై ఆ దేశ అధికారులతో చర్చిస్తున్నామని తెలిపింది. కారణాలు చెప్పకుండా అరెస్ట్ చేసి జైలు శిక్ష అనుభవిస్తున్న ఎనిమిది మంది మాజీ నావీ అధికారులకు మరణశిక్ష విధిస్తూ ఖతార్ ఫస్ట్ ఇన్ స్టాన్స్ కోర్టు గురువారం తీర్పు ఇచ్చింది. కోర్టుతీర్పు భారత్, ఖతార్

వివరాలు 2లో..

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
27 అక్టోబర్ 2023
www.subhatelangana.in


# 119 నియోజకవర్గాల్లో పోటీ చేసేవారంతా కేసీఆర్లే

- మొదటి పేజి తరువాయి

గత తొమ్మిదిన్నర ఏళ్లలో తెలంగాణ రాష్ట్రంలో ఏం అభివృద్ధి జరిగిందానేది ప్రజల కళ్ల ముందు ఉందన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్. పాలమూరు ఎత్తిపోతల ప్రాజెక్టును ఆపాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించిందని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి అన్నింట్లోనూ అన్యాయం చేశారని చెప్పారు. వలసల వనపర్తిని వరి పంటల వనపర్తి చేసిన మొనగాడు ఎవరో మీ అందరికీ తెలుసన్నారు. ఈనాడు మాట్లాడేవాళ్లు ఎవరో.. అనాడో పొట్లాడిన వాళ్లు ఎవరో ప్రజలందరూ ఆలోచన చేయాలని కోరారు. అనాడు తెలంగాణకు అన్ని విధాలుగా అన్యాయం జరుగుతుంటే నోరుమూసుకుని కూర్చున్నదెవరో ప్రజలకు తెలసన్నారు. గొంతు చించుకుని పోరాటింది ఎవరో కూడా తెలుసన్నారు. కొడంగల్‌కి రా అని ఒకరు, గాంధీబొమ్మకి రా అని ఒకరు.. దమ్ముంటే తనపై పోటీ చేయాలంటూ కాంగ్రెస్?నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 119 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న వారంతా కేసీఆరులే అని అన్నారు. తాము కల్వకుర్తి ప్రాజెక్టును పూర్తి చేస్తే ఇవాళ సుమారు లక్ష ఎకరాలకు నీరు అందుతోందని చెప్పారు. ధరణి వల్ల ఇవాళ సమాజం శాంతియుతంగా ఉందన్నారు. ధరణి లేకపోతే ఎన్ని కోట్లాటలు, ఎన్ని గొడవలు, కోర్టు కేసులు, ఎన్ని హత్య కేసులు జరిగేవి అని అన్నారు. ధరణి ఉండాలో వద్దో ప్రజలే ఆలోచన చేయాలన్నారు. ధరణి పోర్టల్ ను తీసేస్తామని రాహుల్?గాంధీ, మల్లు భట్టి విక్రమార్క వంటి నాయకులు మాట్లాడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనాడు వనపర్తికి ఒక్క మెడికల్ కాలేజీ అయినా కాంగ్రెస్ నాయకులు తీసుకొచ్చారా అని ప్రశ్నించారు సీఎం కేసీఆర్. ఉమ్మడి మహబూబ్?నగర్ జిల్లాకు ఇవాళ ఐదు మెడికల్ కాలేజీలు తీసుకొచ్చామన్నారు. అనాడు కాంగ్రెస్ నాయకులు ముస్లిం ఓట్లను వాడుకుని వారిని పేదలుగా ఉంచారని చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వనివిధంగా ఉచితంగా 24 గంటల పాటు కరెంటు ఇస్తున్నామని తెలిపారు. రైతు బంధు, దళిత బంధు అనే పదం కూడా కేసీఆరే పుట్టించారని చెప్పారు. వాల్మీకి హక్కుల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.

# కోమటిరెడ్డి సోదరులకు కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం

- మొదటి పేజి తరువాయి

ఉన్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఒక్కటేనన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిలు కూడబలుక్కుని తమపై పసలేని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రతిష్ఠ తెలంగాణ దాటి బయటికొస్తే ప్రమాదమని ఆ పార్టీల నేతలు భయపడుతున్నారని విమర్శించారు. కర్ణాటకలో విద్యుత్ ఇవ్వడంలేదని కారణంతో సబ్ స్టేషన్లలో మొసళ్లతో రైతులు నిరసనలు తెలుపుతున్నారన్నారు. నాయకులు పార్టీలు మారడం సహజమేనని, ప్రజలపై ఆ ప్రభావం ఉండదన్నారు. బీఆర్ఎస్‌పై ప్రజల్లో ఎలాంటి అసంతృప్తి లేదన్నారు.

## కాంగ్రెస్ ఫిర్యాదు చేయడం దుర్మార్గం

రైతుబంధు ఆపేయాలని కాంగ్రెస్ ఫిర్యాదు చేయడం దుర్మార్గమని జగదీశ్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలో గడపగడపకు బీఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేసీఆర్ పథకాలను కాంగ్రెస్ ఆపేయాలని చూస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ చర్యలపై ప్రజలు తిరగబడి ప్రశ్నించాలన్నారు. ఉచిత విద్యుత్, మిషన్ భగీరథలను కూడా కాంగ్రెస్ ఆపేసేలా ఉందని విమర్శించారు. తెలంగాణ మోడల్‌ను ఇతర రాష్ట్రాలు అడుగుతుంటే మన వద్ద కాంగ్రెస్ వాటిని ఆపేయాలని చూస్తోందన్నారు. ఇక్కడ కేసీఆర్ పెట్టిన పథకాలు ఆపేస్తే దేశంలో ఇలాంటి పథకాల గురించి చర్చ జరగదని కాంగ్రెస్ ఆలోచన చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలను ప్రజలు గమనించాలన్నారు. తమకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరుతున్న బీజేపీకి అసలు పోటీ చేసేందుకు అభ్యర్థులే లేరన్నారు.

# 8 మంది మన నేవీ అధికారులకు ఖతార్ ఉరిశిక్ష

- మొదటి పేజి తరువాయి

మధ్య దౌత్య పరమైన వివాదానికి దారి తీసే అవకాశం ఉందని ఆందోళనలు వ్యక్త మవుతున్నాయి. భారత్ కు చెందిన మాజీ నావీ అధికారులు కెప్టెన్ నవజోత్ సింగ్ గిల్, కెప్టెన్ సౌరభ్ వశిష్ట్, కమాండర్ పురేనేందు తివారీ, కెప్టెన్ బీరేంద్ర కుమార్ వర్మ, కమాండర్ సుగుణాకర్ పాకాల, కమాండర్ సంజీవ్ గుప్తా, కమాండర్ అమిత్ నాగ్ పాల్, సెయిలర్ రాగేష్ లకు కోర్టు మరణి శిక్ష విధించింది. వీరు ఒమన్ దేశానికి చెందిన సెక్యూరిటీ కంపెనీ దహ్రా గ్లోబర్ టెక్నాలజీస్ అండ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ లో పనిచేస్తున్నారు.

భారత నావీ అధికారులకు మరణ శిక్ష తీర్పుతో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాం.. వివరణాత్మక తీర్పు కోసం ఎదురు చూస్తున్నాం.. అధికారుల కుటుంబ సభ్యులు, న్యాయ బృందంతో చర్చిస్తున్నాం.. చట్టపరమైన అవకాశాలను అన్వేశిస్తున్నాం" అని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఖతార్ అధికారులతో చర్చిస్తున్నాం.. మరణ శిక్ష విషయంలో చట్టపరమైన సాయం అందజేస్తామని తెలిపింది.

2022 ఆగస్టు లో దోహాలోని ఖతార్ ఇంటెలిజెన్స్ సర్వీస్ అధికారులు భారత నావికాదళ అధికారులపై సరైన కారణాలు తెలుపకుండా అరెస్ట్ చేశారు. అప్పటి నుంచి జైలు ఉన్నారు మాజీ భారత నావికా దళ అధికారులు.

# ఎమ్మెల్సీ కవిత ఎక్కడ పోటీ చేసినా ఆమెకు ఓటమి తప్పదు

- మొదటి పేజి తరువాయి

కేసీఆర్ ఓడిపోతారని చెప్పారు. బీఆర్ఎస్ ఓటమికి కేటీఆర్, కవితే కారణమని ఆరోపించారు. డిసెంబర్ 3 తర్వాత కాంగ్రెస్ నుంచి గెలిచే ఎమ్మెల్యేలు సగం మంది ఆ పార్టీలో ఉందరని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్?కేసులో ఎమ్మెల్సీ కవితపై ఈడీ విచారణ కొనసాగుతోందన్నారు. కోరుట్లలో పద్మశాలి బంద్?కు తన సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. కోరుట్లలో 20 శాతం పైగా ఓట్ల మెజారిటీతో తాను గెలుస్తానని చెప్పారు. ఎమ్మెల్సీ కవితను బీఆర్ఎస్ కార్యకర్తలే ఓడించారని చెప్పారు. తెలంగాణలో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ వస్తుందన్నారు. ఉత్తర తెలంగాణలో స్వీప్ చేస్తామని చెప్పారు. బీజేపీతోనే వ్యవసాయ సంస్కరణలు సాధ్యమన్నారు.

# తెలంగాణ రైతాంగానికి ఉత్తమ్ కుమార్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

ఉప్పల్: తెలంగాణ రైతులకు కేసీఆర్ గారు అమలుచేస్తున్న రైతుబంధు పథకం గురించి మాజీ పిసీసి అధ్యక్షుడు ఉత్తంకుమార్ రెడ్డి చేసిన సంచలన వ్యాఖ్యల్ని ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గం, కాప్రా క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రావుల శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ..



- ఈరోజు మరోసారి కాంగ్రెస్ నాయకులకు రైతుల మీద ఉన్న కపట ప్రేమ బయటపడిందన్నారు.
- పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వొద్దు 3గంటల కరెంట్ చాలు అంటాడు. మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుబంధు దండగ అంటాడు, ఇలాంటి వాళ్ళని నమ్మితే రైతులను నట్టేట ముంచేస్తారన్నారు.
- మేము రేపు అధికారంలోకి వస్తే కరెంట్, రైతు బంధుకు చరమగీతం పాడుతామని కాంగ్రెస్ నాయకులు చెప్పకనే చెప్తున్నారని ఎద్దేవ చేశారు.
- రైతుల కోసం మీరేం చెయ్యరు, కేసీఆర్ గారు చేస్తుంటే ఆపే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.
- మీరు కర్ణాటకలో కరెంట్ హామీ ఇచ్చిన రైతుల పరిస్థితి ఏమైందని ప్రశ్నించారు.
- మీరిచ్చిన ఫేక్ హామీలు నమ్మిన రైతులు కరెంట్ లేక, వారు పడుతున్న కష్టాలు అర్థం కావాలని చెప్పి, కరెంటు డిపార్ట్మెంట్ లోకి మొసలిని తీసుకొచ్చి వదిలేస్తున్న పరిస్థితి నెలకొందన్నారు.
- అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాలేదు, అప్పుడే రైతులు రోడ్ ఎక్కారని, కాంగ్రెస్ పుణ్యాన కరెంట్ డిపార్ట్మెంట్ వాళ్ళు కష్టపడుతున్నారని తెలియజేశారు.
- ఒక్కసారి అవకాశం ఇవ్వమని అడుగుతున్న కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అవకాశం ఇచ్చినా రైతులకు రూపాయి కూడా ఇవ్వలేదన్నారు.
- మేము రెండుసార్లు అధికారంలో ఉండి రైతులకు రైతుబంధు అమలు చేస్తూ అండగా ఉంటున్నామన్నారు.
- ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి రైతుల మీద ప్రేమ ఉంటే ఎలక్షన్ కమిషన్ కి ఇచ్చిన ఫిర్యాదును వెనక్కి తీసుకొని, తెలంగాణ రైతాంగానికి, యావత్ తెలంగాణ సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ అసెంబ్లీ టికెట్ రాకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మనస్తాపం

- రేపు తన సతీమణి డా.ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషరెడ్డితో కలిసి బీఆర్ఎస్(టీఆర్ఎస్) పార్టీలో చేరనున్నట్లు ప్రకటించిన సోమశేఖర్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ కోసం, రేవంత్ రెడ్డి కోసం నిరంతరం పాటు పడితే తనకు అన్యాయం చేశారని ఆవేదన
- రేవంత్ రెడ్డి చేత మోసపోయిన బాధితులను ఏకం చేసి కొడంగల్ లో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రచారం చేసి ఓడిస్తామన్న సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి




**ఏ.ఎస్.రావు నగర్, అక్టోబర్ 26, :** కాప్రా ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ఎంతో మంది పేద ప్రజలకు నిత్యావసర సరుకులు, రెండు పూటలా భోజనం పెట్టి సేవ చేశానన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలో అన్ని రకాల సర్వేల్లో సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి బంపర్ మెజారిటీతో గెలుస్తాడని తేలినా రేవంత్ రెడ్డి మాత్రం ఓడిపోయే మూడో స్థానంలో ఉన్న పరమేశ్వర రెడ్డికి టికెట్ ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకే పరమేశ్వర రెడ్డికి టికెట్ ఇచ్చారని అన్నారు. సర్వేల ఆధారంగా టికెట్ ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ తనకు మోసం చేసిందని, రేవంత్ రెడ్డి వాడుకుని అహంకారంతో తన గొంతును తడి బట్టతో కోశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొడంగల్ ప్రజలు తిరస్కరిస్తే మల్కాజిగిరి నుండి ఎంపీగా గెలిపించి సొంత తమ్ముడిగా సొంత డబ్బులు ఖర్చు చేసి ఎంతో చేస్తే రేవంత్ రెడ్డి వాడుకుని వదిలేశాడని తెలిపారు. త్వరలోనే రేవంత్ బాధిత సంఘం ఏర్పాటు చేస్తామని తెలిపారు. రేపు ఒకవేళ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే రజాకార్ల రాజ్యం వస్తుందని తెలంగాణను అమ్మేస్తాడని సోమశేఖర్ రెడ్డి ఎద్దేవా చేశారు. నేను మోస పోయినట్టు ఇంకెవరూ మోసపోవద్దని రేవంత్ రెడ్డి వద్ద మోసపోయిన అందరూ తనతో కలిసి రావాలన్నారు. కొడంగల్ లో రేవంత్ మోసాలను ప్రజలకు తెలియజేసి రేవంత్ రెడ్డిని ఓడిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని వదిలి రేపు తన సతీమణి ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తెలిపారు.

# కర్ణాటకలో ప్రమాదం.. 12 మంది ఆంధ్రప్రదేశ్ వాసుల మృతి

కర్ణాటకలోని చిక్కబళ్లాపుర సమీపంలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఓ కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న 12 మంది చనిపోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతులంతా ఆంధ్రప్రదేశ్ కు చెందిన వారేనని కర్ణాటక పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే చనిపోగా ఆసుపత్రికి తరలిస్తుండగా మరో ఏడుగురు కన్నుమూశారని వివరించారు. ప్రమాద తీవ్రతకు కారు మొత్తం నుజ్జునుజ్జుగా మారిందని, డోర్లు పూర్తిగా జామ్ కావడంతో వాటిని కట్ చేయాల్సి వచ్చిందని తెలిపారు. బెంగళూరు- హైదరాబాద్ జాతీయ రహదారిపైన చిక్కబళ్లాపుర శివార్లలో ఈ ఘోరం జరిగిందని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఒక మహిళ కూడా ఉందని వివరించారు. గాయపడిన ఇద్దరిని ఆసుపత్రిలో చేర్పించామని, వారి పరిస్థితి కూడా విషమంగానే ఉందని వైద్యులు చెప్పారన్నారు. ఈ ఘోర ప్రమాదానికి కారణం దట్టంగా కురిసిన పొగమంచేనని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతులలో ఒకరిది గోరంట్ల అని, బెంగళూరులో ఉంటున్నారని చెప్పారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని చెప్పారు.ద

## హమాస్ పరోక్ష లక్ష్యం భారత్ ప్రాజెక్టును దెబ్బకొట్టడమేనా?

వంటి క్రూరమైన దాడికి హమాస్ దిగడం, ఇజ్రాయెల్ తోపాటు. ప్రపంచదేశాలు నివ్వెరపోయేలా చేసింది. నిజానికి పాలస్తీనా ఐక్యరాజ్యసమితి గుర్తించిన ప్రత్యేక దేశంగా లేదు. వారికంటూ సరిహద్దులతో కూడిన ప్రత్యేక దేశం డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. కానీ, ఇప్పుడు హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ పై దాడికి దిగడం వెనుక ఆంతర్యం ఏంటి..?దీనికి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ చూచాయగా ఓ సంకేతం ఇచ్చారు. ఇటీవలే ఢిల్లీ వేదికగా జరిగిన జీ-20 దేశాల సదస్సులో.. భారత్-మిడిల్ ఈస్ట్-యూరప్ ఎకనమిక్ కారిడార్ ను ప్రకటించడం గుర్తుండే ఉంటుంది. అంటే భారత్, మిడిల్ ఈస్ట్, యూరప్ ప్రాంతాలను రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానించడం, తద్వారా ఆర్థికాభివృద్ధిని పెంచుకోవడం దీని లక్ష్యంగా ఉంది. ఈ ప్రాజెక్టులో ఇజ్రాయెల్ కూడా భాగంగా ఉంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుపై అంగీకారం కుదరడమే, ఇజ్రాయెల్ పై హమాస్ మిలిటెంట్లు దాడికి పాల్పడడం వెనుక కారణమై ఉండొచ్చని జో బైడెన్ పేర్కొన్నారు. తన సహజ విశ్లేషణ ఆధారంగానే ఇది చెబుతున్నాను తప్ప, దీనికి తన వద్ద ఆధారాల్లేవని కూడా బైడెన్ స్పష్టం చేశారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ అమెరికాకు వచ్చిన సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో జోబైడెన్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. "ఇజ్రాయెల్ తో ప్రాంతీయ అనుసంధానతకు సంబంధించిన ప్రాజెక్టులో మేము పురోగతి సాధించడం వల్లే హమాస్ మిలిటెంట్లు దాడికి దిగారన్న కారణంతో నేను ఏకీభవిస్తున్నాను" అని బైడెన్ తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు.. చైనా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ కు ప్రత్యామ్నాయంగా భావిస్తున్నారు. ఇది కార్యరూపం దాలిస్తే భారత్, ఇజ్రాయెల్, యూరప్ దేశాలకు మరింత మేలు చేయనుంది. ఇజ్రాయెల్ కు - గల్ఫ్ దేశాలకు మధ్య దూరం పెంచడం ద్వారా, ప్రాజెక్టును దెబ్బకొట్టాలన్న వ్యూహం కూడా హమాస్ దాడుల వెనుక ఉందనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

## భారత్ నిర్ణయాన్ని స్వాగతించిన కెనడా

భారత్ తాజా నిర్ణయాన్ని కెనడా స్వాగతించింది. కెనడా వాసులకు వీసాల జారీ సేవలను పాక్షికంగా ప్రారంభిస్తున్నట్టు భారత్ తాజాగా ప్రకటించింది. ఉగ్రవాది హర్ దీప్ సింగ్ నిజ్జర్ హత్య వెనుక భారత్ ప్రమేయం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో నేరుగా ఆ దేశ పార్లమెంట్ లో ప్రకటించడం గుర్తుండే ఉంటుంది. తదనంతరం ఇరు దేశాలు కఠిన నిర్ణయాల దిశగా అడుగులు వేశాయి. భారత దౌత్యవేత్తను కెనడా బహిష్కరించగా, భారత్ సైతం అదే విధమైన చర్య తీసుకుంది. అంతేకాదు, మరో అడుగు ముందుకు వేసి భారత్ లో అధిక సంఖ్యలో ఉన్న కెనడా దౌత్య సిబ్బందిని వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది. దీంతో భారత్ కెనడా దౌత్య సిబ్బందిని ఉపసంహరించుకోక తప్పలేదు. దీన్ని దురదృష్టకర పరిణామంగా కెనడా పేర్కొంది. భారత్ అంతర్జాతీయ నిబంధనలు ఉల్లంఘించినట్టు ఆరోపించింది. కెనడాలో భారత దౌత్య సిబ్బందికి సమానంగా, కెనడా దౌత్య సిబ్బంది ఉండాలన్నదే తమ విధానంగా భారత్ పేర్కొంది. అనంతరం కెనడాలోని భారత దౌత్య సిబ్బందికి భద్రతకు హామీ లేనందున వీసా సేవలను నిలిపివేస్తున్నట్టు భారత్ ప్రకటించింది. కెనడా సైతం భారత్ లోని అన్ని కాన్సులేట్లలో కార్యకలాపాలు, వీసాల జారీని నిలిపివేస్తూ నిర్ణయాన్ని ప్రకటించింది. చూస్తుంటే ఇది ఎంత వరకు వెళుతుందోనన్న సందేహం ఏర్పడింది. ఈ పరిస్థితి కుదుట పడే దిశగా భారత్ చొరవ తీసుకున్నట్టు కనిపిస్తోంది. కెనడా వాసులకు వీసాల జారీని తిరిగి ప్రారంభిస్తున్నట్టు ప్రకటించింది. కెనడాతో దౌత్య చర్చల అనంతరం ఈ పరిణామం జరిగినట్టు తెలుస్తోంది. భారత్ నిర్ణయంపై కెనడా ఇమిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ స్పందిస్తూ.. ఆందోళనకర సమయంలో దీన్ని మంచి సంకేతంగా పేర్కొన్నారు. భారత నిర్ణయాన్ని స్వాగతిస్తూనే.. అసలు ఇలాంటిది ఎన్నడూ జరగకూడదన్నారు. కెనడా అత్యవసర సేవల మంత్రి హర్జీత్ సజ్జన్ సైతం భారత్ నిర్ణయాన్ని స్వాగతించారు. వీసా సేవలను తిరిగి ప్రారంభిస్తూ భారత్ చేసిన ప్రకటనపై ఊహాత్మక వ్యాఖ్యలు చేయబోనన్నారు. వ్యాపార వీసాలు, వైద్యపరమైన వీసాలు, కాన్ఫరెన్స్ వీసాలు, ప్రవేశ వీసాల సేవలను భారత్ తిరిగి ప్రారంభించింది.

భారత దౌత్య సిబ్బంది భద్రత, రక్షణ విషయంలో కెనడా అధికారులు తగిన విధంగా స్పందించడం వల్లే వీసా సేవలను తిరిగి ప్రారంభించినట్టు సమాచారం. దీనిపై గడిచిన 10 రోజులుగా పలు పర్యాయాలు చర్చలు జరిగినట్టు ఈ వ్యవహారం తెలిసిన ఓ అధికారి వెల్లడించారు. ఇక్కడి నుంచి అయినా రెండు దేశాల మధ్య ఘర్షణాత్మక వైఖరి సమసిపోతుందేమో చూడాలి.

# భూమిలో నీళ్లు అయిపోతున్నాయ్..

- మొదటి పేజి తరువాయి

విశ్వవిద్యాలయం- ఇన్స్టిట్యూట్ ఫర్ ఎన్విరాన్మెంట్ అండ్ హ్యూమన్ సెక్యూరిటీ ఓ కీలక ప్రకటన చేసింది. ఇండో- గంగా నదీ పరీవాహక ప్రాంతంలోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు క్షీణించాయని ఇంటరాక్టెడ్ డిజాస్టర్ రిస్క్ రిపోర్ట్ 2023పేరుతో ఓ నివేదికను విడుదల చేసింది. భూగర్భ జలాలు క్షీణించడానికి పర్వతాలు కరిగిపోవడం, అంతరిక్ష వ్యర్థాలు, భూమిపై అధిక వేడి వంటివి కారణాలని ఈ నివేదిక తెలిపింది. భూమిలోని నీటిని దాదాపు 70శాతం వ్యవసాయానికి వినియోగిస్తుండగా.. కరువు లాంటి పరిస్థితుల వల్ల జలాశయాలు సైతం ఎండిపోతున్నాయని యూఎన్ నివేదిక వివరించింది. దీంతో పాటు బావుల్లోనూ నీటి మట్టాలు తగ్గిపోయి.. రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఈ పరిణామాల వల్ల ఆహారోత్పత్తి వ్యవస్థకు సైతం ప్రమాదం ఏర్పడే అవకాశముందని నివేదిక హెచ్చరించింది. ఇప్పటికే సౌదీ వంటి పలు దేశాలు భూగర్భ జలాల కొరతతో పలు ఇబ్బందులు ఎదుర్కొంటుండగా.. అమెరికా, చైనా దేశాల కంటే భారతదేశంలో భూగర్భ జలాల వినియోగం ఎక్కువ కావడం మరింత ఆందోళన కలిగించే విషయంగా మారింది. భారతదేశంలో దాదాపు 1.4బిలియన్ల మంది రైతులు భూగర్భ జలాలతో పంటలు పండిస్తున్నట్టు సమాచారం. పంజాబ్ లో 78శాతం పంటలు బావుల నుంచి వచ్చే భూగర్భ జలాలతో పండుతున్నాయి. అయితే 2025నాటికి ఈ జలాల లభ్యత తగ్గుతుందని.. అదే గనక జరిగితే పెనుముప్పు తప్పదని ప్రపంచ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

శుభ తెలంగాణ
TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక
శుక్రవారం | మేడ్చల్
27 అక్టోబర్ 2023
www.subhatelangana.in



# యువకుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణాలో బిఆర్ఎస్ పార్టీఅధికారం

- లోకి వచ్చాక యువతను నట్టేటా ముంచిన పరిస్థితి
- కాంగ్రెస్ గాలి వీస్తోంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది
- వేంకటా పూర్ మండలం లోని నర్సాపూర్ గ్రామానికి చెందిన 350 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ములుగు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ములుగు ఎమ్మెల్యే సీతక్క

**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**ఈ రోజు వేంకటా పూర్ మండలం లోని నర్సాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన అటికే మురళీధర్,తాడురి మహేందర్

కొండ మల్ల అనీల్,ఇండ్ల సరంగం,గుర్రం రాయమల్లు కల్లేపు పైడి తో పాటు 30 ముదిరాజ్ కుటుంబాలు బి ఆర్ఎస్ పార్టీకి చెందిన 320 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరిక వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతక్క గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకుల బలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణాలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక యువతను నట్టేటా ముంచిందని తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేస్తామని చెప్పి తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్నది సోనియా గాంధీ గారుతెలంగాణా ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది. ప్రాణత్యాగాలు చేసి సాధించుకున్న తెలంగాణలో తమ కళలు సాకారం చేసుకుందామంటే నిరాశే మిగిలింది తెలంగాణాలో బదుగు బలహీన వర్గాలు యువకులకు అడి ఆశే అయింది. బాగుపడ్డది అంటే అది కేసిఆర్ వారి కుటుంబం మాత్రమే. తెలంగాణా రాష్ట్రాన్ని చెదలు పట్టినట్టు పట్టి తెలంగాణా రాష్ట్రాన్ని మొత్తం కే.సి.ఆర్ కుటుంబం దోచుకుంది యువకుల బలిదానాల మీద ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యువతను నిర్వీర్యం చేసింది.

తెలంగాణా రాష్ట్రము నియంత పాలనలో ఉంది ప్రమాదపు టంచుల్లో ఉంది

పేద బదుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందించింది కాంగ్రెస్ పార్టీ..

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం.. తెలంగాణా రాష్ట్రము ఏర్పాటు విషయంలో మాట నిలబెట్టుకున్నట్లే ఇప్పుడు కాంగ్రెస్ గ్యారంటీ లన్నింటిని మాహలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం మరియు చేయూత ఈ 6 గ్యారంటీ స్కీం లను తక్షణమే అమలు చేస్తాం. తెలంగాణా ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చింది. కాంగ్రెస్ గాలి వీస్తోంది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరస్తమని సీతక్క గారు అన్నారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు






# కార్యకర్తలను అదుకునే బాధ్యత నాది

- రైతులను కోతుల బెడద నుండి కాపాడుతా....
- పాలకుర్తి మండలం వివిధ గ్రామాల సమీక్ష సమావేశంలో మంత్రి ఎర్రబెల్లి





**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రజలను ప్రతి ఒక్కరినీ కాపాడుకునే బాధ్యత నాదేనని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి, %దీ=ూ% పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం పాలకుర్తి %దీ=ూ% పార్టీ కార్యాలయంలో పాలకుర్తి మండలంలో గ్రామాల వారీగా కార్యకర్తలతో సమావేశమై వారి సాధక బాధకాలు తెలుసుకున్నారు. అలాగే ఎన్నికల్లో వ్యవహరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ....తనను తమ భుజస్కందాలపై వేసుకొని గెలిపిస్తున్న కార్యకర్తలను ఆర్థికంగా ఎదగడానికి తప్పకుండా తమ వంతు సాయం చేస్తాను అన్నారు. అలాగే ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న కోతులను క్రమం తప్పకుండా పట్టించి, దూరంగా అడవుల్లో వేయించి, రైతులకు కోతుల సమస్య లేకుండా చేస్తానని మాట ఇచ్చారు.

# టీజేఎస్ లో చేరిన పిడిఎస్ యు మాజీ అధ్యక్షుడు దర్గయ్య




**మహబుబాబాద్ శుభ తెలంగాణ :**తెలంగాణ జన సమితి పార్టీలో పిడిఎస్ యు ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు,బంజారా ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు భూక్య దర్గయ్య (జగన్) నాయక్ తెలంగాణ జన సమితి (టీజేఎస్) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిసాల రాజేష్ ఆధ్వర్యంలో టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సమక్షంలో గురువారం చేరారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లోని రాయపర్తి మండలం కొల్లన్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు, ఉద్యమకారుడు తమ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో పార్టీలో నుంచి పదవి అప్పజెస్తామన్నారు. దర్గయ్య మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా విద్యార్థి సమస్యలతో పాటు వివిధ సమస్యలపై అనేక పోరాటాలు చేశానన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లో తెలంగాణ జన సమితి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

# ఘనంగా నవ వధువు-వరుల వివాహ వేడుక

- తొర్రూర్ డివిజన్ కానుక ప్రతినిధి



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**తొర్రూర్ మండలం లోని పత్తేపురం గ్రామ పరిధి కల్యాణలక్ష్మి పంక్షన్ హల్ లో మండల ఖానాపురము గ్రామ నివాసులు భూపతి మంజుల శ్రీనివాస్ దంపతుల ఏకైక కుమారుడు చి.రాజ్ గౌడ్ వివాహం చీకటి దేవేందర్ గౌడ్ శోభ దంపతుల ఏకైక పుత్రిక చిలసౌ,తేజశ్విని తో వేద మంత్రాల తో వివాహం జరిగింది.వేడుక కు హాజరైన వారందరు అట పాట లతో సంతోషం గా బొమ్మగాని మౌనిక విజయ్ గౌడ్,చీకటి సోమయ్య ఆధ్వర్యం లో ఈ వివాహం జరిగింది.వివాహ కార్యక్రమము లో ఎం శ్రీనివాస్,వీరేష్,ఎంఎస్ గౌడ్,మహ్మద్ రఫీ,బి యాదగిరి,ఎం రామూర్తి,బి రాజేష్,బందు మిత్రులు,ఆయా గ్రామస్తులు,వివిధ రాజకీయ పార్టీలనాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాపురం గ్రామంలో ఘనంగా దుర్గామాత నిమర్జనం



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :**తొర్రూర్ మండలంలోని అమ్మపురం గ్రామంలో భరోసా యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పది రోజులు నియమనిష్ఠలతో ఎంతో అత్యంత వైభోగంగా భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో భక్తులు పూజలు చేశారు అలాగే చివరి రోజు మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు అమ్మాపురం గ్రామ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది భరోసా యూత్ ఆధ్వర్యంలో. నవదుర్గస్వరూపిణి ప్రత్యేక పూజలు. తొమ్మిది రోజులపాటు భక్తి శ్రద్ధలతో. విశేష అలంకరణలు, ప్రవచనాలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించారు. హెూమాలు చండియాగాలు విశేషమైనటువంటి హెూమాలు కుంకుమార్చనలు జరిపిన గ్రామ పురోహితులు వేద పండితులు బ్రహ్మశ్రీ ప్రవీణ్ శర్మ జరిపించడం జరిగింది చివరి రోజు అమ్మవారిని భక్తులు అధికసంఖ్యలో మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి శోభాయాత్ర లో అమ్మాపురం గ్రామ లో ప్రధానవీధులగుండా ఊరేగించి, స్థానిక పెద్ద చెరువులో నిమజ్జనం చేయడం జరిగింది. ఊరేగింపులో కళాకారుల నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. డప్పు మంగళ వాయిద్యాలతో మహిళలు యువకులు నృత్యాలు కోలాటం తో గ్రామ ప్రజలు ఎంతగనో ఆకర్షించాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి హారతులు సమర్పించారు. ఘనంగా అమ్మవారి నిమర్జనం కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# ఎర్రబెల్లి ని పాలకుర్తి నుండి తరిమి కొడతాం.

- బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి




**శుభ తెలంగాణ :**(బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి గారి గెలుపు కోరుతూ ఈరోజు తొర్రూరు పట్టణంలో ఇంటింటి కి బీజేపీ గడప గడపకు బీజేపీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.బీజేపి మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు గారు జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు .ఈసందర్భంగాబీజేపీ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి లేగా రాంమోహన్ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులని ఈసారి ఎర్రబెల్లి దయాకర్ రావు గారిని చిత్తు చిత్తుగా ఓడించి పాలకుర్తి నియోజకవర్గం నుంచి తరిమి కొట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి చేసిన అభివృద్ధి శూన్యం అని తెలిపారు.ఎన్నో హామీలు ఇచ్చి అమలు చేయడం మరిచిపోయారు అని, ఎన్నికల్లో గెలవడానికి డబ్బు, మద్యం, ప్రలోభాలకు గురిచేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థ ను అపహాస్యం చేస్తున్నారు అని తెలిపారు.కేంద్రం ఇస్తున్న నిధులు తానే తెచ్చానని గప్పాలు కొడుతూ మాయమాటలు చెప్పి పాలకుర్తి ప్రజలను మోసం చేస్తున్నాడని,ఎన్ని కుట్రలు పన్నినా ఈసారి పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు బీజేపీ ని ఆదరించి అక్కున చేర్చుకుని ఆశీర్వాదం చేస్తారు అని తెలిపారు. బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి, చీకటి మహేష్, నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షులు రంగు రాములు,దొంగరి మహేందర్, జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్, జిల్లా కార్యదర్శులు రచ్చ కుమార్, సోమన్న, సాయిని ఝాన్సీ, వివిధ మండలాల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, వడ్లకొండ రవి, బొచ్చు సురేష్, ఉపేంధర్, నవీన్ రెడ్డి, బొమ్మనబోయిన సుధాకర్, మంగళపల్లి యాకయ్య, పైండ్ల రాజేష్, శేఖర్,జలగం రవి,కాగు నవీన్, విజయ్ కుమార్, సంతోష్,నూకల నవీన్,అనిల్,శ్రవన్, నాగరాజు, సోమన్న, కొండ యాకన్న, గుండా సురేష్, శివ, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీ..! పార్టీ దిష్టిబొమ్మ దహనం..!!

జిల్లా రైతుబంధు చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి..



**అబ్దుల్లాపూర్మెట్, శుభ తెలంగాణ :**కాంగ్రెస్ పార్టీ రైతు, పేదల వ్యతిరేక పార్టీ అని రంగారెడ్డి జిల్లా రైతుబంధు చైర్మన్ వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ కు లేఖ రాసిన మాణిక్ రావు ఠాక్రె, రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లు రైతుల జీవనోపాధిపై దెబ్బకొట్టడం దుర్మార్గమని మండిపడ్డారు. గురువారం అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకుల దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాడు కాంగ్రెస్ పాలనలో రైతు ఆత్మహత్యలు విపరీతమన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ గొప్ప సంకల్పంతో దూర దృష్టితో ప్రారంభించిన రైతుబంధు కార్యక్రమం రైతులకు అత్యంత అవసరమని దేశవ్యాప్తంగా స్ఫూర్తినిస్తున్నదని గుర్తు చేశారు. ఈసికి రాసిన లేఖను కాంగ్రెస్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం భవిష్యత్తును స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం బలిపెట్టకూడదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త కిషన్ గౌడ్, రైతు సహకార బ్యాంక్ చైర్మన్ లెక్కల విఠల్ రెడ్డి, కోట వెంకట్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు పూజారి చక్రవర్తి గౌడ్, సర్పంచులు ఏసూరి పారిజాత శేఖర్, చెరుకు కిరణ్ కుమార్ గౌడ్, తుడుం మల్లేష్, ఎంపీటీసీ సిక సాయికుమార్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చెరుకు వెంకటేష్, గుండె రవీందర్, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ముదిరాజులకు అండగా సీఎం కేసీఆర్

- రాజకీయంగాను ముదిరాజులకు సముచిత ప్రాధాన్యం
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్



**మహబుబాబాద్ జిల్లా శుభ తెలంగాణ :** ముదిరాజ్ సామాజిక వర్గానికి సీఎం కేసీఆర్ అండగా నిలుస్తున్నారని శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండా ప్రకాష్ అన్నారు.తొర్రూరుతో పాటు పలు ప్రాంతాల ముదిరాజ్ నాయకులు బండా ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాదులోని ప్రగతి భవన్ లో రాష్ట్ర పురపాలక ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

ముదిరాజులను ప్రగతి పథంలో తీసుకెళ్తున్న బీఆర్ఎస్ కు ఈ ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు సంఘ నాయకులు మంత్రి కేటీఆర్ కు తెలిపారు. 119 నియోజకవర్గాల్లో ముదిరాజుల మద్దతు బీఆర్ఎస్ కు ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా బండా ప్రకాష్ మాట్లాడుతూ.....

బీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారులకు రూ.354 కోట్లతో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేసిందని, రూ.45 కోట్లతో 54 కోట్ల రొయ్య పిల్లలు పంపిణీ చేసిందన్నారు. చేప పిల్లల పంపిణీ ద్వారా 4 లక్షలకు పైగా ముదిరాజులు, మత్స్యకారులకు లబ్ధి చేకూరిందన్నారు.

సుమారు రూ. 26 వేల కోట్ల సంపద సృష్టి జరిగిందన్నారు. రాష్ట్రంలో రూ. 7.60 కోట్లతో 784 అధునాతన ఫిష్ మార్కెట్లు ఏర్పాటయ్యాయని, ప్రభుత్వం ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకూ చర్యలు తీసుకుంటున్నదన్నారు. కోకాపేటలో 5 ఎకరాల విస్తీర్ణంలో 5 కోట్లతో ముదిరాజ్ భవన్ నిర్మాణానికి నిధులు కేటాయించారని, 18 ఏండ్లు నిండిన ప్రతి ముదిరాజ్ బిడ్డకు మత్స్యకార సభ్యత్వం, ఏటా ఉచితంగా చేప పిల్లలు, రొయ్యల పంపిణీ చేస్తుందన్నారు. ఇప్పటికే ఇందుకోసం రూ.500 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ప్రమాద బీమా రూ. 6 లక్షలకు పెంచిందని, 3 నెలల్లోనే దాదాపు వెయ్యి కోట్లతో నూతన ముదిరాజ్ మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసిందన్నారు. మహిళా మత్స్యకారులకు రివాల్వింగ్ ఫండ్ కింద రూ.7.5 కోట్లు ఇచ్చిందని, కేవలం కేసీఆర్ పాలనతోనే ఇదంతా సాధ్యమైందనడంలో సందేహం లేదన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్ ముదిరాజ్,జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్,మత్స్య పారిశ్రామిక జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి పిట్టల ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి సంబరాల సందర్భంగా దత్తప్ప గూడెంలో గ్రామస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలు

**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో దత్తప్ప గూడెం గ్రామంలో దసరా పండుగ పురస్కరించుకుని గ్రామ యువకులు క్రీత్సవాలు నిర్ణయించారు ఈ క్రీడోత్సవాలు దేశపాక మైసయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు దేశపాక నాగేష్ ప్రథమ బహుమతి మరియు ద్వితీయ బహుమతి నగదుగా ప్రధానం చేశారు ఈ క్రీడోత్సవాలలో మొదటి బహుమతిగా ఘనగాని కంట్లం సంపంగి సాయి ముక్కేర్ల మత్స్యగిరి ఓర్సు ప్రవీణ్ కొత్తపెల్లి ఉదయ్ మల్లెపల్లి చరణ్ ఒద్వితీయ బహుమతిగా వల్లం దాసు శివ ముక్కేర్ల మచ్చగిరి వంగూరి శ్రీకాంత్ పనస నవీన్ షేక్ జాన్ ముక్కర్ల ప్రవీణ్ చెడిపల్లి మణిదీప్

మరియు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొన్న సభ్యులు ముక్కర్ల రమేష్ ముక్కెర్ల ప్రశాంత్ వంగూరి శ్రీకాంత్ జిట్ట ప్రసాద్ ముక్కర్ల వర్ధన్ ముక్క ర్ల సాయి ముక్కర్ల అజయ్ మరియు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# గిరిజనేతరులకు ప్రభుత్వ పథకాలు అందాలి ఒక్కసారి ఆలోచించండి......!



ఇల్లందు నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మేల్యే అభ్యర్థి మెస్సు ఉషారాణి

**మహబూబాబాద్ జిల్లా బయ్యారం శుభ తెలంగాణ** :ఇల్లందు నియోజక వర్గం ఎస్టి ప్రాదేశిక నియోజక వర్గం ఈ ప్రాంతంలో గిరిజనుల కంటే గిరిజనేతరుల ఓటర్ల ప్రాధాన్యతను పాలకులు విస్మరించారని వారికి కూడా ఫలాలు ప్రభుత్వ పథకాలు అందాలని,ఇల్లందు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి మెస్సు ఉషారాణి అన్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బయ్యారంలో ప్రెస్ క్లబ్ లో గురువారం జలంధ్ర చారి ఆధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ముఖ్యఅతిథిలుగా ఇల్లందు నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మేల్యే అభ్యర్థి ఉషారాణి , ఇల్లందు నియోజకవర్గ గిరిజనేతరుల హక్కుల సమితి జిల్లా నాయకులు హరిప్రసాద్ యాదవ్ , తెలంగాణా బిసి సాధన కమిటీ రాష్ట్ర నాయకులు జలేంధ్ర చారి పాల్గొని మాట్లాడుతూ, గత పాలకులు 50 సంవత్సరాలుగా ఈప్రాంతంలో రాజ్యాంగ బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు గిరిజనేతరుల హక్కులు కాలరాశారని ఆవేదన వ్యక్తం చేశారు . దీనిని పరిగణలో తీసుకొని నియోజకవర్గ ఎమ్మేల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. స్వతంత్ర అభ్యర్థి కి బీసీ సంఘాలు, బహుజన , బడుగు , బలహీన, మైనార్టీ వర్గాల మద్దతుతో పోటీలో ఉన్నట్లు తెలిపారు నియోజక వర్గ గిరిజనుల, గిరిజనేతరుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు దృష్టికి తీసుకెళ్తానని, పక్ష పాత దోరణితో వ్యవహరించడం వల్ల ,కులాల మతాల తో ఏ ప్రాంతం అబివృద్ధి చెందలేదని అన్నారు. తెలంగాణ వస్తే అందరి బతుకులు మారుతాయని అనుకుంటే 9సంవత్సర కాలంలో కులాల ,మతాల మద్య ప్రత్యేక బంధుల పేరుతో అందరిని విడగొట్టి పాలకులు పాలిస్తున్నారని గత పాలకుల, తెలంగాణ ప్రభుత్వ పని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజేన్సీ ఏరియాలో నివసించే వారికి అన్ని వర్గాల వారికి ఓటు హక్కు సమానమైనప్పుడు , ప్రజా సంక్షేమ పథకాల అమలులో తారతమ్యం రాజ్యంగంలో పొందు పర్చి ఉన్నదా....? అని ప్రశ్నించారు . అన్ని హక్కులు రాజ్యాంగంలో ఉన్నప్పటికీ హక్కులు కల్పించడంలో పాలకులు విఫలం చెంది ఏజెన్సీలో నివసించే గిరిజనేతరులు ఈ ప్రాంతంలో జీవించే హక్కు లేదని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు . ఇల్లందు నియోజక వర్గంలో గిరిజనేతలు ఓట్లు సుమారుగా (1.20) ఒక లక్షా ఇరువైవేలు ఉన్నాయని అన్నారు . ఇంత జనాబా ఉన్నా 50 ఏండ్లుగా గిరజనులు పెత్తనం చేయడం ఏమిటని ప్రశ్నించారు . జనాభా ప్రాతిపదికన కుల గణన చేసి, జనాభా ప్రాతి పదికన ప్రాదేశిక నియోజక వర్గంలో పోటిలో అవకాశం కల్పించి రాజ్యాంగ హక్కులను పాలకులు కాపాడాలని, లేని ఎడల గిరిజనులు . గిరిజనేతరుల ఆగ్రహానికి బలికాక తప్పదని , రాబోయే ఎన్నికలలో దీని ప్రబావం ఉంటుందని అన్నారు. ఏజెన్సీ ఏరియాల పుట్టినందుకు గృహలక్ష్మి పథకంనకు , ఉద్యోగ నియామకాలు , భూమి పట్టాలు, గిరిజనేతరులకు ఇతర పథకాలను అమలు పరచడం లేదని అన్నారు .ఎవరైతే గిరిజనేతరులకుకోసం పోరాడుతారో వారికే ఇల్లందు నియోజక వర్గ ప్రజలు మద్దతు తెలిపి చట్ట సభలకు పంపాలని వేడుకున్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్త వినయ్ బాబు.తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం బయ్యారం మండలం ప్రధాన కార్యదర్శి గండు సురేష్ కుమార్ గౌడ్, బోడపట్ల కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వలిగొండలో జోరుగా మైనర్లకే మద్యం అమ్మకాలు....

- ప్రభుత్వ నిబంధనలను ఆచరించని వైన్స్ యాజమాన్యం



**వలిగొండ శుభ తెలంగాణ :** వైన్స్ షాపుల ముందు ఉన్న బోర్డుపై 21 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే మద్యం అమ్మబడును అని రాసి పెట్టుకుని మైనర్లకే మద్యం అమ్ముతున్న వైనం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని వైన్స్ షాపుల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా మైనర్ వ్యక్తులకు మద్యాన్ని విచ్చలవిడిగా అమ్మడం జరుగుతుంది, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అయితే 21సంవత్సరాలు నిండిన వరకే మధ్యాన్ని విక్రయించాలి,ఈ యొక్క నిబంధనలను తుంగలో తొక్కి వాళ్ళ ఇష్టారాజ్యంగా మద్యాన్ని అమ్మడం జరుగుతుంది, కొద్దిరోజుల్లో మద్యం టెండర్లు ముగుస్తుండటంతో,అడ్డు అదుపు లేకుండా ఎవరికి పడితే వారికి మధ్యన్ని విక్రయించడం జరుగుతుందని స్థానిక ప్రజలు మద్యం షాపు యజమానులపై మండిపడుతున్నారు, ఇటువంటి మద్యం షాపు యాజమాన్యాలపై ఆబ్కారి శాఖ, ఎక్సైజ్ శాఖ వారు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# తుల్జపూర్ కు పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు పండ్లు పంపిణీ చేసిన

- ఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ రాథోడ్



**(కంగ్టి, శుభ తెలంగాణ :**మహారాష్ట్రలోని తుల్జపూర్ తుల్జా భవాని మందిరానికి మహా పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు కర్ణాటక రాష్ట్రంలోని ఔరాద్ గ్రామం వద్ద గురువారం రోజు బహుజన్ ముక్తి పార్టీ నారాయణఖేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకాష్ రాథోడ్ పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు పండ్లు పంపిణీ చేసినారు.అనంతరం ప్రకాష్ రాథోడ్ మాట్లాడుతూ పాదయాత్ర విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇంకా కంగ్టి ప్రాంతం నుంచి అనేకమంది భక్తులు పాదయాత్రగా వెళ్లడం సంతోషకరం ఇలానే వారు ప్రతి సంవత్సరం అమ్మవారిని దర్శించుకొని పాయత్రంగా వెళ్లడం ఆనవాయితీగా కొనసాగుతుంది కాబట్టి వారి యొక్క కోరికలను అమ్మవారు కచ్చితంగా తీర్చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నారాయణఖేడ్ ప్రజలు కూడా సుఖశాంతులతో ఉండాలని వారు కోరుకోవడం జరిగింది. ఇంకా రాబోయే రోజుల్లో నారాయణఖేడ్ కు మంచి అవకాశాలు నారాయణఖేడ్ ప్రాంతాన్ని అన్ని రంగాలుగా అభివృద్ధి చేయాలని అమ్మవారి దయ నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజల మీద ఎల్లవేళలా ఉండాలని వారు కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బియంపి నాయకులు సురేష్ నాయక్ వినోద్ రాథోడ్ రవి నాయక్ సంజీవ్ దేవదాస్ భక్తులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్

**శుభ తెలంగాణ :** మద్దిరాల మండలం గోరెంట్ల, చౌవుళ్ల తండా, పోలుమాళ్ళ గ్రామలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కిషోర్ కుమార్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్ని.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఈ రాష్ట్రానికి కెసిఆర్ పాలనే శ్రీరామరక్ష ఈ రాష్ట్రానికి కెసిఆర్ ఏ ధైర్యం తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ఒక గొప్ప ఆస్తి ఆ విలువైన ఆస్తిని తెలంగాణ ప్రజలు కాపాడుకుంటారు.సంపద పెంచు పేదలకు పంచు అన్నదే కేసీఆర్ నినాదం కేసీఆర్ ఆలోచన అదే కేసీఆర్ లక్ష్యం.అదే కాంగ్రెస్ పార్టీ బిజెపి వస్తే పేదోని కొట్టు పెద్దోనికి పెట్టు
ఉన్న సంపద ఉడ్చి కాకులకు గద్దలకు పప్పు బెల్లా లెక్క పంచి పెడతారు.ఇవాళ దేశంలో చూస్తలేమా ప్రభుత్వ రంగ సంస్థలను మోది ఎలా అమ్మేస్తున్నారు వ్యవస్థలను ప్రైవేటుపరం చేస్తున్నారు.కాంగ్రెస్ వస్తే కరువే బిజెపి వస్తే మత ఘర్షణలే ఆ రెండు పార్టీలకు ప్రజలు బుద్ధి చెప్పాలి.2009లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుంది.తెలంగాణలో నవంబర్ 30వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల ఆశలకు అనుగుణంగా ఉంది.అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేలా ఉంది.మేనిఫెస్టో, అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓటు వెయ్యండి.తెల్లరేషన్ కార్డున్న ప్రతి పేదింటికి కేసీఆర్ బీమా పథకం కింద రూ.5లక్షలు బీమా ఇవ్వడం..ప్రతి కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామనడం,ప్రతి పేదింటి మహిళకు రూ.400లకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు.ప్రస్తుతం ఉన్న ఆసరాను రూ.5వేలకు,దివ్యాంగులకు రూ.6వేలకు పెంచడం అభాగ్యులకు ఆర్థిక భరోసానిస్తుంది.దేశానికి అన్నం పెట్టే రైతన్నకు పంటపెట్టుబడి సాయాన్ని రూ.16వేలకు



పెంచడం జరుగుతుంది.బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో రైతులను,మహిళలను ,అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించడం కేసీఆర్ కార్యదక్షతను తెలియజేస్తుంది.బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అన్ని వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతుంది.ఆరోగ్య శ్రీ చికిత్స మొత్తాన్ని 15లక్షలకు పెంచుతాం. వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇవ్వడం లేదని విమర్శిస్తున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు మీరు ఎప్పుడైనా ఎక్కడైనా కరెంటు తీగలు పట్టుకుంటే తెలుస్తుంది. నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్నానని గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గతంలో ఎవ్వారు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేకపోయారు.పార్టీలకు అతీతంగా నేను అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందజేస్తున్నాని అన్నారు. అందరికీ అందుబాటులో ఉంటున్న.ఏ ఆపద వచ్చినా నేను అండగా నిలుస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర /వెంకన్న, జడ్పీటీసీ కన్నా సూరంభ /వీరన్న గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీరాం రెడ్డి, సర్పంచ్ల ఫోరమ్ మండలం అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, సర్పంచ్లు దామర్ల వెంకన్న లావడ్యా వెంకన్న మరియు ఎంపీటీసీలు శీరంశేటి వెంకన్న,మల్లారెడ్డి,లింగారెడ్డి,పాలాభిందాల శ్రీను మరియు వివిధ గ్రామల సర్పంచ్లు,ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గామాత నిమజ్జన వేడుకలు

- దుర్గస్థలి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అమ్మవారి ఊరేగింపు వేడుకలు
- బి అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి అమ్మవారి అంగరంగ వైభవ కార్యక్రమాలు



**శుభ తెలంగాణ :** విజయ దశమి పర్వదినం వేడుకలు వనస్థలిపురం, దుర్గస్థలి ఆలయ కమిటీ బి, అర్జున్ గౌడ్, పి. నాని గౌడ్, కే శ్రీనివాస్ గౌడ్, బి,రాహుల్ గౌడ్ మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి భారీ అమ్మవారి ఊరేగింపు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రతి ఇళ్లు బంధు మిత్రులతో కళకళాలాడాయి. నూతన వస్త్రాలు ధరించి చిన్నారులు మురిసి పోయ్యారు. పండుగ సందర్భంగా తెల్లవారు జామునే మంగళ స్నానాలు ఆచరించి అమ్మవారు ఆలయాలకు భక్తులు పోటేత్తారు. తమ ఇష్టా దైవాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పిండి వంటలు ప్రత్యేక విందు చేసుకున్నారు. గత ఏడాది కోవిడ్ కారణంగా పండుగ పూట ఇళ్లకే పరిమితమైన నగరవాసులు ఈ సంవత్సరం సాయంత్రం వేళా సంప్రదాయ బద్దంగా జమ్మి చెట్టు వద్దకు వెళ్లి అక్కడ పూజలు నిర్వహించారు. అనంతరం ఒక్కరి ఒక్కరు దసరా శు భాకాంక్షలు తెలుపుకుంటూ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వనస్థలిపురం, దుర్గస్థలి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రావణ దహనాలు నిర్వహించారు. శరన్నవరాత్రోత్సవాలల్లో మండపాలల్లో అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. విజయ దశమి పురస్కరించుకుని దుర్గస్థలి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కనుల పండువగా జరిగిన విజయ దశమి వేడుకలలో ప్రజలు, వనస్థలిపురం వాసులు పాల్గొన్నారు.

**దుర్గస్థలి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి నిమజ్జనం**

శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా 9 రోజుల పాటు ఘనంగా పూజలు అందుకున్న దుర్గమాత బుధవారం భారీ ఊరేగింపుల మధ్య నిమజ్జనం అయ్యారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని డప్పు చప్పులు, భజన కీర్తనల మధ్య బుధవారం నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడంతో అమ్మవారి శోభయాత్ర కనుల పండువగా జరిగింది. దీంతో బుధవారం వనస్థలిపురం పరిసర ప్రాంతాలు అమ్మవారి నామస్మరణతో మారుమోగాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రేన్ల ద్వారా అమ్మవారిని నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా కొనసాగింది.

# వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో కి భారీ చేరికలు

## తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకుందాం లిబిబిబిమాజీ ఎమ్మెల్యే కోరం కనకయ్య

**శుభ తెలంగాణ :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మండలంలో జగ్గుతండా గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం మాజీ ఎమ్మెల్యే మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య సమక్షంలో వివిధ పార్టీలకు సంబంధించిన నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూతెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ...భోగాలు అనుభవించేది బీఆర్ఎస్ పార్టీ,వారి కుటుంబ సభ్యులు మాత్రమేలబ్ది పొందారని విమర్శించారు . రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉందాం.. కాంగ్రెస్ పార్టీ ని గెలిపిద్దాం..అని పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో బయ్యారం ఎంపీటీసీ తిరుమల శైలజ, సొసైటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం ను ఏర్పాటు చేశారు.ఈసమావేశంనకు ముఖ్య అతిథిగా కోరంకనకయ్య పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల కాలంలో అనేక మాయమాటలు చెప్పి ప్రజలను మోసం చేసి,వారికి కావలసిన మౌళిక వసతులను కల్పించడంలో పూర్తిగా బి ఆర్ ఎస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గతంలో ప్రతి పల్లెలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు.అన్ని వర్గంలో ని పేదలను ఆదుకున్నదని పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజల పక్షాన అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రమును ఇచ్చింది కాంగ్రెస్ అని, భోగాలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి వచ్చాయని, ఈమధ్య ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని విమర్శించారు. అనంతరం జగ్గు తండా పంచాయతీ పరిధిలో సుమారుగా 300 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో జగ్గు తండా ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి వార్డు సభ్యులు గుర్రం రజిత, తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య ,టౌన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ,సొసైటీ డైరెక్టర్ బండారు మల్లయ్య ,సీనియర్ నాయకులు తిరుమల సంజీవరెడ్డి, గండ్ర సత్యనారాయణ రెడ్డి, చల్లగుండ్ల వెంకటనారాయణ, ఉప్పలపాటి. బాబురావు, తగిర సత్తిరెడ్డి, వీరారెడ్డి, బత్తిని రామ్మూర్తి,ఎస్టీ సెల్ నాయకులు రాము, నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు



# మేరీ మట్టి మేరీ దేశ్ అమృత కలశ యాత్ర

**ఖమ్మం జిల్లా శుభ తెలంగాణ :**నెహ్రూ యువ కేంద్ర ఖమ్మం ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం జిల్లా అర్బన్-రూరల్ బ్లాక్ లెవెల్ మేరీ మట్టి మేరీ దేశ్ అమృత కలశ యాత్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ మహిళా కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామాల్లో సేకరించిమట్టిని తీసుకువచ్చి, ప్రతిజ్ఞ చేసి ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఖమ్మం డిస్టిక్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ మేరీ మట్టి మేరీ దేశ్ లో భాగంగా సేకరించిన మట్టిని నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ కన్నెకంటి నాగచారికి అప్ప చెప్పడం జరిగింది. వారు ఈ మట్టిని తీసుకొని ఢిల్లీలో అమృతవాటిక నిర్మాణం కోసం ఉపయోగిస్తారని తెలియజేశారు. ఈ ర్యాలీలో ఎన్ఎస్ఎస్ డిస్టిక్ యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామ కుమార స్వామి, పారిజాత, మహిళ ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ బికుమళ్ల అరుణ్ కుమార్, పోస్టల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు పమ్మి , మరియు పోస్టల్ సిబ్బంది, డిగ్రీ కళాశాల సిబ్బంది మరియు పువ్వాడ జాగృతి యూత్ అధ్యక్షుడు షారుక్ ఇమ్రాన్, నెహ్రూ యువ కేంద్రం వాలంటీర్ నాగాచారి, నాగరాజు, విష్ణు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకారాన్ని అందించిన ఎన్ఎస్ఎస్ అధికారులకు, ఎంపీడీవో అధికారులకు మరియు పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులకు నెహ్రూ యువ కేంద్ర ధన్యవాదాలు తెలిపారు.





# వివాహానికి ఆర్థిక సహాయం అందించిన కుంభం

● కుంభం శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థంగా



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామానికి చెందిన ఆరూరు సర్వయ్య, కీర్తిశేషులు మనేమ్మ దంపతుల ఏకైక పుత్రిక అశ్విని విహమునకు, కుంభం శ్రీనివాస్ రెడ్డి జ్ఞాపకార్థం, వారి కుమారులైన కుంభం అనిల్ కుమార్ రెడ్డి వివాహామునకు 10,000/పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది,ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల వెంకటేశం, మండల కో ఆప్షన్ నెంబర్ ఎస్కే రసూల్, మండల నాయకులు పులిపలుపుల రాములు, కోడిగళ్ల రవి జగన్ వింజమూరు శీను తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ కాంగ్రెస్ పార్టీ లో చేరిక

● కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో



**వలిగొండ అక్టోబర్ 26 శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామ మాజీ సర్పంచ్ పబ్బు ఉపేందర్ బోస్ కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో 100 కార్ల కాన్వాయితో 500 మంది బిఆర్ఎస్ కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల నుండి చేసింది ఏమీ లేదని ప్రజలు కాంగ్రెస్ పార్టీ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందని పూర్తి విశ్వాసంతోనే కాంగ్రెసు పార్టీ చేరుతున్నాము గత తొమ్మిది సంవత్సరాల నుండి దళితులకు నిరుపేదలకు దళిత బంధు గృహలక్ష్మి బీసీ బందు ఎలాంటి పథకాలు అమలు చేయలేదని ఎలాంటి లబ్ధి చేకూరలేదని నిరాశతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు ఉపేందర్ బోస్ అన్నారు కాంగ్రెస్ ఆరు పథకాల లు అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది మహిళలకు గ్యాస్ 500 రూపాయలకి మరియు నెలకు 2500 రూపాయలు బస్సులో ఫ్రీగా ఎక్కడికైనా వెళ్లడానికి అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలువరకు మరియు రైతుబంధు 15000 రూపాయలు కౌలు రైతులకు రైతులకు 15000 రూపాయలు మరియు రైతు కూలీలకు నెలకు ?1000 చొప్పున 12 వేల రూపాయలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తామని హామీ ఇచ్చారు విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేస్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు, జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వలిగొండ సర్పంచ్ బోళ్ళ లలిత శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకల కిష్టయ్య, బద్దం సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి పల్సం సతీష్ గౌడ్, గరిసె రవి, కుంభం విద్యాసాగర్ రెడ్డి , మల్లికార్జున్, మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా-బీర్ల ఐలయ్య



**వలిగొండ శుభ తెలంగాణ :** ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లో చేరికల జోష్ కొనసాగుతుంది.రాజపేట మండలం సింగారం,నమిలే,ఆత్మకూరు మండలం పల్లెపహాడ్,టిరేపక,బొమ్మలరామరం మండలం పిల్లిగుండ్లతాండ,గుండాల మండలం బ్రాహ్మణ పల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున్న బిఆరెస్,బిజెపి పార్టీ ల నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.రాబోయే రోజుల్లో అలేరు ఎమ్మెల్యే గా బీర్ల ఐలయ్య గారిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.కేసీఆర్ పాలన రజాకార్ల రాక్షసత్వాన్ని గుర్తుచేస్తున్నదని అన్నారు.బిఅరెస్ పాలనలలో అన్ని వర్గాల వారికి అన్యాయం జరుగుతుందని.బిఅరెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు నిజం నియంత పాలనలా ఉన్నాయని ఆయన మండిపడ్డారు.

# పాత లింగయ్య పల్లి బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక

పాత లింగయ్య పల్లి మాజీ సర్పంచ్ నారాయణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన వార్డు సభ్యులు



**నిపాపన్నపేట శుభ తెలంగాణ :** మెదక్ జిల్లాలోనీ పాపన్నపేట మండలంలో గురువారం నాడు పాత లింగాయిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మరియు మాజీ సర్పంచ్ గా గ్రామాన్ని తీర్చిదిద్దిన నిమ్మలగారి నారాయణ మరియు వార్డ్ సభ్యుడు సున్నం మోహన్ లక్ష్మాపురం మల్లేశం ఇట్టబోయిన దత్తు భూపతి సాయిబాబా నిమ్మలగారి సిద్దప్ప భూపతి సుధాకర్ మడగల్ల బాలేష్ మరియు సుమరు 100 మంది మెదక్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మైనంపల్లి రోహిత్ అధ్వర్యంలో బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది ఈ క్రమంలో వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలు మా మండలంలోని మా గ్రామం వెనుకబడిందని మా గ్రామాన్ని తీర్చిదిద్దుతామని హామీ ఇవ్వడం వలన మేము ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరమని అన్నారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ నిమ్మల గారి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మెనిపోస్ట్ చాలా బాగుందని అనారు రైతులకు ఋణ మాఫీ మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయణం ఇలాంటి మెనిపోస్ట్ చాలా బాగుందనీ అన్నారు. వార్డ్ సభ్యుడు సున్నం మోహన్ లక్ష్మాపురం మల్లేశం ఇట్టబోయిన దత్తు భూపతి సాయిబాబా నిమ్మలగారి సిద్దప్ప భూపతి సుధాకర్ మడగల్ల బాలేష్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లాలో ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్రూమ్ములు, కౌంటింగ్ కేంద్రాల వివరాలు పంపాలి
- ఫారం - 6,7,8 కు సంబంధించి ప్రతిరోజూ పెండింగ్ లేకుండా చూడాలి
- ఈవీఎమ్లుపై ట్రైనింగ్ కోసం అధికారులు సిద్ధంగా ఉండాలి
- ఎఫ్ ఎస్ టి, వి ఎస్ టి బృంద వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు
- వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్వోలు ఈఆర్వోలతో పలు అంశాలపై చర్చలు

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శుభ తెలంగాణ :**అధికారులకు పలు సూచనలు చేసిన మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్.మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా శాసనసభ ఎన్నికల సమయంలో జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్రూమ్ములు, కౌంటింగ్ కేంద్రాలకు సంబంధించిన అన్ని వివరాలను మార్పులు, చేర్పులకు సంబంధించిన పూర్తి సమాచారంతో అధికారులు సిద్దంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్నుంచి జిల్లాలోని ఆయా శాసనసభ నియోజకవర్గాలకు సంబంధించిన రిటర్నింగ్ అధికారులు, ఈఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై చర్చించి అవసరమైన పలుసూచనలు, సలహాలు అందేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ అసెంబ్లి ఎన్నికల దృశ్యా ఎన్నికల ప్రవర్తన నియావళి ఉల్లంఘనలు జరగకుండా పటిష్టచర్యలు తీసుకునే క్రమంలో జిల్లాలో ఎన్నికల విధులకు కేటాయించిన సిబ్బంది అందరు విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఫారం%--%6,7,8కు సంబంధించి డిస్పోజల్స్ను ప్రతిరోజూ చేయాలని ఎక్కడ కూడా పెండింగ్ ఉండకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. దీనికి సంబంధించి అవసరమైన చోట సిబ్బందిని పెంచి త్వరగా పూర్తి చేయాల్సిందిగా తెలిపారు. అలాగే జిల్లాలో ఉన్న ఐదు శాసన సభ నియోజకవర్గాలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు తదితర విషయాలపై రిటర్నింగ్ అధికారులను అడిగి తెలుసుకొన్నారు. జిల్లాలో స్ట్రాంగ్రూమ్ములు, కౌంటింగ్ హాల్స్కు సంబంధించి అన్ని రకాల ప్రతిపాదనలు ను తనకు త్వరగా పూర్తి వివరాలతో డిటైల్గా పంపించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. రిటర్నింగ్ అధికారులు ఎన్నికల ప్రవర్తన నియమావళి తప్పకుండా పాటించాలన్న ఈ విషయంలో ఒకటికి రెండుమార్లు క్షుణ్ణంగా అన్ని విషయాలను తెలుసుకోవాలని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఏమైనా అనుమానాలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాల్సిందిగా గౌతమ్ అధికారులకు తెలిపారు. జిల్లాలోని స్ట్రాంగ్రూమ్ల ఆవరణలో, ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే కౌంటింగ్, పోస్టల్ బ్యాలెట్ గురించి తెలుసుకోవాలని కౌంటింగ్కు ముందుగానే సిబ్బందిని గుర్తించి ఎంపిక చేయాల్సిందిగా జిల్లా ఎన్నికల, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను సంబంధిత అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళిక తయారు చేసి తనకు పంపించాల్సిందిగా పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్కాస్టింగ్ జరిగేలా చూడాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వివరించారు. దీంతో పాటు ఎన్నికల సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ, వీఎస్టీ టీమ్ల వివరాలను నియోజవర్గ స్థాయిలో ఎన్నెన్ని ఉన్నాయి అనే వివరాలను ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ అడిగి తెలుసుకొన్నారు. దీనికి సంబంధించి టీమ్లు, వాహనాలు, తదితరాలు అవసరమైతే వెంటనే సమకూరుస్తామని తెలిపినారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ త్వరలో ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో నామినేషన్ల స్వీకరణ తదితర పనులకు అవసరమైన ఏర్పాట్లను ఇప్పటి నుంచే చేసుకోవాలని, అందుకు సంబంధించి ప్రతి రోజూ రిపోర్టును తనకు పంపించాలని గౌతమ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది ఈవీఎమ్ మ్యానువల్ పూర్తిగా తెలుసుకొని ఉండాలని... మరో రెండు మూడు రోజుల్లో ఈవీఎమ్లపై ట్రైనింగ్ నిర్వహించడం జరుగుతుందని అందుకు అవసరమైన సిబ్బంది వివరాలను సిద్దంగా ఉంచాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ వివరించారు. అలాగే ఎన్నికలకు సంబంధించి అబ్జర్వర్లు, ఖర్చుల వివరాలకు సంబంధించిన అధికారులు పరిశీలినకు వస్తుంటారని వారికి అధికారులు సహకరించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం నడుచుకోవాల్సిందిగా జిలా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఏజేఆర్ ఫౌండేషన్ చేయూత

● ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో



**వలిగొండ శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బొట్టు బిక్షపతి బ్రతుకుతెరువు కోసం భువనగిరికి వలస వెళ్లారు. ఇటీవల బొట్టు బిక్షపతి అనారోగ్యం బారిన పడ్డారు దీనితో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్న విషయం తెలుసుకున్న ఏ జే ఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కేజేఆర్ టీం సభ్యులు పాల్గొన్నారు

# విజయదశమి సంబరాల సందర్భంగా దత్తప్ప గూడెంలో గ్రామస్థాయి వాలీబాల్ క్రీడోత్సవాలు

**శుభ తెలంగాణ :**యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలో దత్తప్ప గూడెం గ్రామంలో దసరా పండుగ పురస్కరించుకుని గ్రామ యువకులు క్రీత్సవాలు నిర్ణయించారు ఈ క్రీడోత్సవాలు దేశపాక మైసయ్య గారి జ్ఞాపకార్థం వారి కుమారుడు దేశపాక నాగేష్ ప్రథమ బహుమతి మరియు ద్వితీయ బహుమతి నగదుగా ప్రధానం చేశారు ఈ క్రీడోత్సవాలలో మొదటి బహుమతిగా ఘనగాని కంట్లం సంపంగి సాయి ముక్కెర్ల మత్స్యగిరి ఓర్సు ప్రవీణ్ కొత్తపెల్లి ఉదయ్ మల్లెపల్లి చరణ్
ద్వితీయ బహుమతిగా వల్లం దాసు శివ ముక్కెర్ల మచ్చగిరి వంగూరి శ్రీకాంత్ పనస నవీన్ షేక్ జాన్ ముక్కర్ల ప్రవీణ్ చెడిపల్లి మణిదీప్
మరియు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొన్న సభ్యులు ముక్కర్ల రమేష్ ముక్కెర్ల ప్రశాంత్ వంగూరి శ్రీకాంత్ జిట్ట ప్రసాద్ ముక్కర్ల వర్ధన్ ముక్క ర్ల సాయి ముక్కర్ల అజయ్ మరియు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న కాలేజ్ అటేండర్ కు 31500 ఆర్థిక సాయం అందజేసిన శాంతినికేతన్ కాలేజ్ 2000-2002 బ్యాచ్ విద్యార్థులు



**శుభ తెలంగాణ ::**2000-2002 లో మోత్కూరు శాంతినికేతన్ కాలేజ్ లో ఇంటర్ విద్యనభ్యసించిన విద్యార్థులు అప్పటి కాలేజ్ అటేండర్ చంద్రయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని దేవినేని అరవింద్ రాయుడు ద్వారా తెలుసుకొని ఈరోజు కాలేజ్ ఆవరణ లో రూ 31500 /- లను అరవింద్ రాయుడు చేతుల మీదుగా చంద్రయ్య కు అందజేశారు. గురువులతో పాటుగా విద్యార్థుల ఉన్నతికి తన వంతు కృషి చేసిన చంద్రయ్య ఆరోగ్యం త్వరగా బాగుపడాలనీ శాంతి నికేతన్ కాలేజ్ విద్యార్దులు కోమటి మత్స్య గిరి, మోతె నవీన్ రెడ్డి, పొనగానీ రాజు, దొంతుల శ్రీహరి, చేతరాసి వెంకన్న, బయ్యని గిరి ప్రసాద్, దొంతోజు అశోక్,పంగ శ్రీధర్ రెడ్డి ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఇంకా కూడా చంద్రయ్య కు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

Edited, Printed, Published & Owned by Sri ChandraShekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :ChandraShekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com